## నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- కలెక్టర్ శ్రీహర్ష



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం పట్టణం లోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ , భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో ఐదుగురిని మాత్రమే లోపలికి అనుమతించాలన్నారు. సిబ్బంది ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- ఏఎస్పీ నాగేంద్రుడు



తీలేరులో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

మరికల్, నవంబర్ 2: ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలని అదనపు ఏస్పీ నాగేంద్రుడు అన్నారు. గురువారం మండలంలోని తీలేరు, పెద్దచింతకుంట గ్రామంలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సుచించారు. ప్రజల్లో ఆత్మవిశ్వసం నింపడానికి తీలేరు, పెద్దచింతకుంట గ్రామల్లోని వివిధ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐ జనార్దన్, ఏఎస్సై శంకరయ్య, కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాజాపూర్ పాఠశాల తనిఖీ

నారాయణపేట రూరల్, నవంబర్ 2 : మండ లంలోని జాజాపూర్ ఉన్నత పాఠశాలను డీఈవో అబ్దుల్‌ఘనీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రిజిష్టర్లను పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారు ఉత్తీర్ణత సాధించేందుకు దోహదపడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాలు కనకప్ప, డీఎస్ఓ భాను ప్రకాష్, మాణిక్యప్పలు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలు సాధించేలా కృషి చేయాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 2: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని ద మిషన్ ఫౌండర్ ఏడుకొండలు అన్నారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో వారియర్స్ డిఫెన్స్ అకాడమీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువతి, యువకులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎదిగే క్రమంలో ఎన్నో ఆటుపోటులు ఉంటాయని, వాటిని అధిగమించి కష్టపడి శ్రమిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు విద్య, ఉద్యోగం, లక్ష్యం తదితర అంశాలపై సూచనలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ హరినారాయణ భట్టడ్, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఆంజనేయులు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ డీటీగా బాధ్యతల స్వీకరణ

ఊట్కూర్, నవంబర్ 2: మండల డిప్యూటీ తాసీల్దార్‌గా పి. సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేట డీటీగా పని చేస్తున్న ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ డీటీగా పని చేస్తున్న తిరుపతయ్య పదోన్నతిపై వెళ్లడంతో తాత్కాలికంగా సీనియర్ అసిస్టెంట్ షమీం సుల్తానా విధులు నిర్వర్తించారు. డీటీ సురేష్‌కు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# గడపగడపకూ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- నారాయణపేటలో ఇంటింటి ప్రచారం



నారాయణపేట పట్టణం 17వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 2: సీఎం కేసీఆర్ సారథ్యం లోని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గడపకు చేరాయని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోని 17వ వార్డులో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందాలంటే కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, వైస్‌చైర్మన్ హరినారాయణ భట్టడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు శిరీష, నారాయణమ్మ, అనిత, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మీ, బీఆర్ఎస్ నాయకుడు బుల్లెట్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

### అన్ని రంగాల్లో అభివృద్ధి

నారాయణపేట టౌన్, నవంబర్ 2: సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని 2, 3, 6, 7, 8, 10, 12, 13, 15, 18 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి ఓటేసి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురులింగం, అమీరుద్దీన్, శివరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, రఘు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మర ప్రచారం

నారాయణపేట రూరల్, నవంబర్ 2: పేట మండలంలోని అభంగాపూర్, అప్పిరెడ్డిపల్లి, జాజాపూర్, సింగారం, బండగొండ, బైరంకొండ, చిన్నజట్రం తదితర గ్రామాల్లో గురువారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి, బాలప్ప, షేక్ ఉస్సేన్, మాసప్ప, వెంకటయ్య, వెంకటప్ప, కనకప్ప, విశ్వనాథ్, హన్మంతు, కిష్టప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

మరికల్, నవంబర్ 2: కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మరికల్ మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కార్యాక్రమంలో ఎంపీటీసీ గోపాల్, రామస్వామి, బసంత్, కొండారెడ్డి, కృష్ణయ్య, రామన్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు రాజేశ్, నారాయణ, శివకుమార్, జగదీశ్‌తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

### ధన్వాడలో..

ధన్వాడ, నవంబర్ 2: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను గురువారం మండలంలోని మందిపల్లి గ్రామంలో పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి వివరించారు. ధన్వాడ మండల అభివృద్ధి కోసం మరోసారి ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోఎంపీటీసీ ప్రమీలమ్మ, నాయకులు వెంకటయ్య, ధన్వాడ సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, కాశప్ప పాల్గొన్నారు.



పేట మండలం అభంగాపూర్‌లో...



మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ధన్వాడ మండలం మందిపల్లిలో..

## తేనెటీగల దాడిలో వ్యక్తి మృతి

- నలుగురికి గాయాలు

మరికల్, నవంబర్ 2: మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో పొలంలో పని చేస్తున్న వారిపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయ్యడంతో ఒకరు మృతి చెందగా, మరో నలుగురు గాయపడ ఘటన గురువారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన బద్దిపల్లి వెంకట్‌రెడ్డి(65) తన వ్యవసాయ పొలంలో వరి కోయాడానికి హార్‌వెస్టర్ తీసుకురాగా అది పొలంలో దిగబడిందని డ్రైవర్ ఒక్కసారిగా వేగం పెంచడంతో పొగ ఎక్కువ రావడంతో పక్కనే ఉన్న చెట్టుకు పెట్టిన తేనెటీగలు ఒక్కసారిగా లేచి దాడి చేయడంతో వెంకట్‌రెడ్డి మృతి చెందగా, బ్రహ్మానందరెడ్డిఅలియాస్ చిట్టిబాబు, చింతబాయి అశోక్, పోట్ల నవీన్‌కుమార్ రెడ్డి తో పాటు మృతుడి కుమారుడు వేణుగోపాల్ రెడ్డికి గాయాల య్యాయి వీరిని వెంటనే మహబూబ్‌నగర్‌లోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. కాగా గాయపడ్డావారిని బీఆర్ఎస్ నాయకుడు ఎర్ర శేఖర్ దవాఖానలో పరమర్శించారు.



వెంకట్‌రెడ్డి (ఫైల్)